జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 1 | జులై | 2025 ◆ పేజీలు : 5



## నూతన కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్30(ప్రజా జ్యోతి) :** ఇటీవల ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దురిశెట్టి అనుదీప్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులు గురించి, ప్రొసీడింగ్స్ పై చర్చించి నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ను ఆమె ఘనంగా సన్మా నించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఉన్నారు.

### రోడ్డు ప్రమాదాలను

# అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు

- గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు
- సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమీషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా, కల్లూరు డివిజన్ పరిధిలోగుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ & డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెద్ద వాహనాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక వైపు మిగతా 2 లో...

### బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో

## ప్రజలకు ఒరిగిందేమీ లేదు

- కుంగిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి వారి అసమర్ధ పాలనకు నిదర్శనాలు
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- ములకలపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాధపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు.చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ మిగతా 2 లో...

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత మిగతా 2 లో...



## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు





(మొదటి పేజీ తరువాయి...)

రఘురాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగనవాడి వర్కర్ల తరపున పోరాదిన యోధురాలు ఎస్కే మహబూబి





**కారేపల్లి, జూన్30, ప్రజా జ్యోతి:** అంగన్వాడీ వర్కర్ల హక్కులకై అనునిత్యం పోరాడిన పోరాట యోధురాలు ఎస్కే మహబూబి అని సిఐటియు ఖమ్మం జి ల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు కొనియాడారు. ప్రమా దంలో గాయపడి చనిపోవడం సంఘానికి కార్మిక పోరాటాలకు పెద్దలోటని ఆమె లేని లోటును పోల్చడం అసాధ్యమని పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సింగరేణి మండల నాయకురాలు ఎస్కే మహ బూబి సంస్కరణ సభ సోమవారం సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించినప్పుడు, అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని అంగన్వాడీలను ఐక్యపరచ డంలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. కడవరకు కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరికీ తలలో నాలుకల వ్యవహరించిన ఎస్.కె మహబూబి జీవితం ధన్యమని పాల్గొన్నారు. ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా అధ్య క్షులు తుమ్మ విష్ణు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి రమ్య, వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, అంగన్వాడీ యూని యన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగమణి, దుగ్గి పాపా రాణి, కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, అధ్యక్షులు వజ్జ రామారావు, సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు S A నభి, కామేపల్లి మండల సిఐటియు నాయకుడు బాధావత్ శీను, రిటైర్డ్ సిడిపిఓ విజయలక్ష్మి , ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కె ఉమావతి, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు గండమాల వెంకటేశ్వర్లు, రై తు సంఘం నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ కురసం.సత్యనా రాయణ, బుక్య లక్ష్మణ్,మెహబూబి భర్త ఎండి ఇస్మాయిల్, కుమారుడు దిశా దు పాషా, కుమార్తె అనిసా,రాణి,పద్మ,జ్ఞానమ్మ, స్వరూప,భారతి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు





(మొదటి పేజీ తరువాయి...)

రేడియం స్టిక్కర్ లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎక్క డైనా వాహనం బ్రేక్డౌన్ అయినప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని చీటీల పేరుతో పలువురు చిట్ వ్యాపారులు బాధితులను మోసం చేస్తున్నారని అనేక ఫిర్యాదు వస్తున్నాయని దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు.నేరాలు నియంత్రణ, చోరీ సొత్తు రికవరీల్లో వేగం మరింత పెంచాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవ్వరీని ఉపేక్షించవద్దన్నారు.నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాత్రిళ్లు గస్తీళ్లు పెంచి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.టెక్నాలజీని ఉపయో గించి కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. పోలీస్ట్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేర స్తుల అరెస్టు,దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై రివ్యూ నిర్వహించారు.డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన సమాజ నిర్మాణం లో భాగంగా స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో గంజాయి సరఫరా, వినియో గాన్ని సమూలంగా నియంత్రించేం దుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లని పోలీస్ అధికారులను ఆదేశిం చారు.మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహ రిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే మాదక ద్రవ్యా లకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్)కుమారస్వామి, విజయాబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రఘు,రవి, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు.సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వారా &ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డీఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్.డబ్ల్యూ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం – చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీతమ్మకు నివాళులు అర్పించిన తాత మధు, సండ్ర వెంకటవీరయ్య



**తల్లాడ, జూన్ 30 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి మాతృమూర్తి సీతమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఎల్ సి తాత మధు, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రదీప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓ దార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి. మండల పార్టీ సెక్రటరి దుగ్గిదేవర వెంకట్ లాల్ , బి.ఆర్. ఎస్ టౌన్ ప్రెసి డెంట్ జి వి. ఆర్. జోనల్ ఛైర్మెన్ బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, కాంపాటి జమలయ్య, మాజీ సర్పంచ్ జొన్నల గడ్డ కిరణ్, దగ్గుల రాజశేఖర్ రెడి పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాలు పంపిణీ



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలు పంపిణీ కార్యక్రమం సోమవారం రఘునాధపాలెం మండలం పాపటపల్లి, గ్రామపంచాయతీ ఆఫీస్ నందు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, 30 మంది లబ్దిదారులకు మంజూరైన పట్టాలు పంపిణీ చేశారు. ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నాగరాజ్ , లక్ష్మణ్ గౌడ్, వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు, బాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వర్క్ బుక్స్ పంపిణీ

- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి
- ఉత్తమ ఫలితాలకై కృషి చేయాలి
- ఎంఈఓ, డీ.జయరాజు



**కారేపల్లి, జూన్ 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ అన్నారు. మండల పరిధిలోనే పలు ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వర్క్ బుక్స్లను సోమవారం మండల విద్యాశాఖ అధికారి డి.జయరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులు సమయానికి హాజరు కావాలన్నారు. తరగతి గదిలో పాఠాలు బోధించిన తర్వాత విద్యార్థుల వర్క్ పుస్తకాలను పరిశీలించాలని సూచించారు. క్రమం తప్పకుండా పాఠశాలలకు విద్యార్థు లు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో సమకూరుస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు పంపిణీ తో పాటు ఇతర సౌకర్యాలను విద్యాశాఖ అందజేస్తుందన్నారు. ప్రాథమిక స్థాయి నుం డి విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా వారికి శిక్షణ ఇస్తే భవిష్య త్తుల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వర్క్ పుస్తకాల తో పాటు, పలు పాఠశాలల్లోని గ్రంథాలయాలలో అవసరమైన వాటిని కూ డా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 3,15వార్డులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ : నరసింహ



**సత్తుపల్లి జూన్30(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ నరసింహ 3,15 వార్డులలో సోమవారం పరిశీలించారు. వార్డులలో చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ చల్లించారు. వర్షాకాలం వార్డులలో నీరు ఎక్కడ నిల్వ ఉంటుంది, డ్రైనేజీలు ఎక్కడ అవసరం, అనే విషయంపై క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాకాలం వల్ల ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, నీరు నిల్వ లేకుండా ఉండేందుకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత శుభ్రం తో పాటు, నీరు నిలువ లేకుండా ఇంట్లో చూసుకోవాలని, దాని వలన రోగాలు దరి చేరవు అని తెలిపారు. వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నా దృష్టికి తీసుకురావాలని కచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీలలో చెత్త వేయకుండా డస్ట్ బిన్ లలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తే మున్సిపల్ ట్రాక్టర్ ఇంటి ముందుకు వచ్చి తీసుకు వెళుతుందని సూచించారు. డ్రైనేజీలలో వేయటం వలన దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించి, అంటువ్యాధులు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, ఏలూరి రవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాశమైలారం రసాయన పరిశ్రమలో అగ్నిప్రమాదం

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని ఒక రసాయన కర్మాగారంలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుండవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలపై విచారణ జరిపించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుం బాలను ఆర్థికంగా ఆదుకోవాలని, నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఎంపీ వద్దిరాజు సూచించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## రైతులు సకాలంలో రుణాలను చెల్లించాలి

- వైరా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్



**వైరా జూన్ 30 ప్రజాజ్యోతి :** వైరా మండలంలో రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి, రెన్యువల్ చేసుకోవాలని వైరా యూనియన్ బ్యాంక్ మేనేజర్ కే. కళ్యాణ్ సూచించారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన క్రాఫ్ లోన్ రుణాలను రైతులకు ఇస్తున్న ట్లు పేర్కొన్నారు. గతం లో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పిస్తుం దని, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు క్రాఫ్ లోన్ రుణా లను నిబంధనల ప్రకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల రైతులు ఈ అవకా శాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## మండల ప్రజలకు కమలాదేవి ఆస్పటల్ వైద్య సేవలు

- తాత శ్రీనివాసరావు



**కారేపల్లి, జూన్ 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం కమలాదేవి హాస్పిటల్ ను ప్రముఖ విద్యాసంస్థల అధినేత సీనియ ర్ పాత్రికేయులు పాత శ్రీనివాసరావు, మండల సీనియర్ వైద్యులు డాక్టర్ రాఘవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలా దేవి హాస్పటల్ నుంచి వైద్య సేవలు సింగరేణి మండల ప్రాంత ప్రజలకు అం దుబాటులోనికి ఈరోజు నుంచి అందుబాటులోకి వచ్చాయి. డాక్టర్ రూపేష్ కుమార్, (ఎమ్ డి )ఆధ్వర్యంలో ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందిస్తారని దూరం ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ స్కూల్ కరస్పాండెంట్ జేమ్స్ బాకో, విజయలక్ష్మి మెడికల్ యజమాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం కూరాకుల సైదయ్యను సన్మానించిన జర్నలిస్టులు



**తల్లాడ(ఏన్కూరు), జూన్ 30 (ప్రజా జ్యోతి ) :** ఏన్కూర్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన కూరాకుల సైదయ్యను జర్నలిస్టులు సన్మానించారు. సోమవారం ఏన్కూరు పాఠశాలలో పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సైదయ్యను జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు డివైడర్ గుర్తింపు బోర్డుల ఏర్పాటు

- కాంక్రీట్ తో బోర్డులు స్థిరంగా ఏర్పాటు చేసిన ఆళ్లకుంట నరసింహారావు







**కల్లూరు జూన్ 30(ప్రజా జ్యోతి):** కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రధాన రహదారి మద్యలో ఏర్పాటు చేసిన డివైడర్ లకు ఎటువంటి బోర్డు లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాలలో భారీ వాహనాలు డైరెక్ట్ గా డివైడర్ పైకి ఎక్కడంతో వాహనాలు ధ్వంసమై ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో కల్లూరు పోలీస్ వారి విన్నపం మేరకు కెసిపి 65 ట్రస్ట్ వారు అందించిన సూచిక బోర్డులను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ముఖ్య అనుచరుడు కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు సోమవారం ప్రమాదాలు జరిగే డివైడర్ ను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సెంట్రల్ పోలీసు ట్రాఫిక్ బోర్డులకు కాంక్రీట్ తో స్థిరంగా ఉండే విధంగా దగ్గరుండి మరమ్మత్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గుర్తించిన వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పంట మార్పిడి చేస్తే ఏ ఓ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలి

- ఏవో, బి అశోక్



**కారేపల్లి, జూన్ 30, ప్రజా జ్యోతి :** గత సంవత్సరం సాగు భూమిలోసుబాబులు, జామాయిల్ పంట వేసి ఉండి ఈ సంవత్సరం అదే అదే భూమిలో ఆ పంటలను తొలగిస్తే రైతులు కచ్చితంగా ఏ ఈ ఓ వద్ద ఫ్లాడ్ ఆఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం మాట్లాడుతూ సాగు భూములో జమాయిల్, సుబాబులను తొలగించిన ఎడల దరఖాస్తు చేసుకోకపోతే అదే పంట కొనసాగుతున్నట్లు చూపిస్తుందన్నారు. రైతులుపం ట అమ్ముకునే పరిస్థితిలో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. మండలంలో ఎవరన్నా ఇలాంటి రైతులు ఉంటే ఏఈఓలను సంప్రదించి మార్పులు చేర్పులుచేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై డిమాండ్

- రేణుక చౌదరికి వినతిపత్రం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాలో పని చేస్తున్న పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పలువురు జర్నలిస్టులు సోమవారం డీసీసీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మీడియా వర్గాలు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, జీవనోపాధి కోసం మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు. హౌసింగ్ పథకాల్లో పాత్రికేయులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం నుండి ప్రత్యేక స్థలాల కేటాయింపును చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రేణుకా చౌదరి వినతిపత్రాన్ని స్వీకరిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అవసరమైన స్థాయిలో ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# శర్మ సేవలు అభినందనీయం

- సన్మాన కార్యక్రమంలో ఆర్డీఓ







**కల్లూరు జూన్ 30(ప్రజా జ్యోతి):** కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపర్డెంట్ గా సోమవారం పదవీ విరమణ చేసిన ఊటుకూరు వెంకట నాగ సత్యనారాయణ శర్మ సేవలు అభినందనీయమని ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో 31 సంవత్సరాల పాటు వివిధ హోదాలో పని చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు శర్మ విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా శర్మ దంపతులనుఅదేవిధంగా పదవీ విరమణ చేసిన శర్మ తల్లిదండ్రులు ఊటుకూరు పరామ్ కిషన్ రావు,సరస్వతి లను ఉద్యోగులు,అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీడీవో దాసరి చంద్రశేఖర్ తాసిల్దార్ పులి సాంబశివుడుతల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్, తల్లాడ ఎంపీడీవో సురేష్ బాబు, చంద్రుగొండ ఎంపీడీవో కిషోర్, కల్లూరు ఎంపీఓ రంజిత్ కుమార్ పంచాయతీరాజ్ శాఖ డి ఈ రాంబాబు,కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవిఆర్ ఐ ఉమామహేశ్వరరావు ఈజీఎస్ ఏపిఎం హేమమాలిని ఏఈ పుల్లారావు,మధుకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 22 మంది ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ నేపథ్యంలో నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు.30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు.ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.పదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం లో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధి గల బాలుడికి చేయూత

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన బామర్.నాగకృష్ణ & ఉమా దంపతుల ఒక్కగానొక్క కుమారుడు అయిన సామ్యూల్ కింగ్(4) అరుదైన సమస్యతో జన్మించాడు. మూత్రం బయటికి వచ్చే రంధ్రం కాకుండా మధ్యలో ఉందని తల్లిదండ్రులు తెలిపారు.తరచూ బాలుడికి జ్వరం వస్తుండడం తో ఖమ్మం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యుడిని సంప్రదిస్తే విషయం బయటపడిందని తల్లిదండ్రులు తెలిపారు.కొన్ని రోజుల తర్వాత చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షించి మిడ్ ఫినైల్ హైపోస్పాడియాస్ వ్యాధిగా గుర్తించారు.వెయ్యి మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటుందని చిన్నవయసులోనే శాస్త్రచికిత్స చేయించుకోవాలని వైద్యులు తెలిపారు.దీంతో నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక స్థోమత లేకపోయినా వైద్యం చేయించారు.వైద్యులు చేయించిన శాస్త్రచికిత్స వికటించడం తో సమస్య మొదటికి వచ్చిందని తల్లిదండ్రులు వాపోయారు.మరల హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రికి సంప్రదించగా ఆపరేషన్ చేసేందుకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు తెలిపారు. విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి స్వగృహానికి వెళ్ళి బాలుడిని కుటుంబ సభ్యులను పరామర్శించి హైదరాబాద్ వెళ్ళుటకు తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందేరబోయిన.వెంకట్ రాములు,అయినాల.ప్రవీణ్,మల్లెల.శ్రీను, పల్లే.లింగయ్య,యాకూబ్,వంశి,వెంకన్న,కళ్లెం.శేష్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టూ వరంగల్ హైవే రోడ్డు ప్రక్కనే ఐటిఐ కళాశాల ను నిర్మించాలి

**తిరుమలాయపాలెం, జూన్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరు అయిన ఐటిఐ కళాశాలను 254 సర్వే నెంబరు ప్రభుత్వ భూముల్లో రోడ్డు ప్రక్కన నిర్మించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో సేలార్ సాహెబ్ కు వినతి పత్రం అందజేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐటిఐ కళాశాల, గత సుదీర్ఘ పోరాటాల అనంతరం ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేయించిన రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, అఖిల పక్షం తరుపున, మండల ప్రజల తరుపున ధన్యవాదాలు, కానీ ఈ యొక్క ఐటిఐ కళాశాలను, హైవే రోడ్డు పక్కన కాకుండా, తమరికి తప్పుడు సమాచారం అందిస్తూ, ఊరికి దూరంగా కట్టాలనే, చెప్పుతున్న వారి మాటలను వినకుండా అట్టి ఆలోచనను విరమించుకొని, రోడ్డు ప్రక్కన కట్టడం వల్ల మండలం లోని అన్నిగ్రామాల ప్రజలకు, విద్యార్థులకు,అందుబాటులో ఉండటానికి అవకాశం ఉంది. అట్లాగే ప్రభుత్వ భూమి ఉంది దీనిలో కట్టడం వలన మండల కేంద్రం కూడా అభివృద్ధి కావటానికి అవకాశం ఉన్నది ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్ అన్నీ ఊరిలోపలకుండటం వలన మండల కేంద్రంలో అభివృద్ధి ఆగుపడటం లేదు. కావున ఇప్పటికైనా మంత్రి, స్పందించి పెట్రోల్ బంకు పక్కన ఉన్న 254 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో కళాశాల నిర్మించి మండల ప్రజలను, విద్యార్థులను ఆదుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, బిఎస్పి పాలేరు అసెంబ్లీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు, ఎన్నబోయిన రమేష్, కొమ్ము పూలే బి ఆర్.ఎస్ నాయకులు, గంట కృష్ణ, గుగ్గిల అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి బాబు, చింతి రాల రాంబాబు, వంగూరి మధు, సిపిఐ మండల నాయకులు చీమ రామకృష్ణ, ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, కొమ్ము నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక రీచ్ లు ప్రారంభించిన తహాశీల్దార్

- స్థానిక మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- తహాశీల్దార్ మద్దెల రమాదేవి




**బోనకల్,జూన్ 30,(ప్రజాజ్యోతి):**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక పంపిణీ చేయనున్నట్లు తాహాసిల్దార్ మద్దెల రమాదేవి తెలిపారు,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి,రాయన్నపేట,కలకోట ఇసుకరీచులను స్థానిక స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లను తహాశీల్దారు సోమవారం ప్రారంభించారు, తాహాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయం నుంచి లబ్దిదారులకు కూపన్ జారీచేస్తారని, ఆ కూపన్ 3రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు,జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు.ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్య వేక్షిస్తారని,లబ్దిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు.ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతిలేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని,ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని తహసీల్దార్ తెలిపారు.ఈ సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఏపిఎం కట్టా సురేంద్రబాబు,పంచాయతీ కార్యదర్శి కన్నెపొర శ్రీనివాసరావు,సీసీలు పుల్లయ్య,వెంకటేశ్వర్లు,ఝాన్సీ వివో ఏలు రాణి, నందిని,కరుణ,వివో సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న జరిగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు: గాయం తిరుపతిరావు



**పెనుబల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలోని స్థానిక చలమల సూర్యనారాయణ భవనంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గాయం తిరుపతిరావు మాట్లాడుతూ జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ రూ 9000 ఇవ్వాలని, కార్మిక వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, పెరుగుతున్న అధిక ధరలను నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపివేయాలని, విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తదితర 18 రకాల డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుందని ఈ సమ్మె జయప్రదం చేయడానికి వ్యవసాయ కార్మికులు సాయశక్తులా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమ్మె గ్రామీణ సమ్మెగా పిలుపునిస్తున్నట్లు, అన్ని గ్రామాల్లో సమ్మె విజయవంతం కావాలని ఆయన అన్నారు. ప్రతి కార్మికుడు కార్మికురాలు ఈ సమ్మె జయప్రదంలో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథ మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో ఫారెస్ట్ అధికారుల వేధింపులు దాడులు ఆపాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటా ఉంటే పోడు దున్నుకోకుండా అడ్డుకుంటున్నారని, పోడు సాగు దారులు అండగా ఎప్పుడు వ్యవసాయ కార్మిక సంఘం ఉంటుందని, ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని, ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులు దాడుల ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజినేని మంగమ్మ, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ రమణయ్య, గొల్లమందల సరసమ్మ, చిలక రామచంద్రు, పోతిని బుచ్చాలు, గుడిమెట్ల బాబు, చిల్లిముంత సీతారాములు, కుంజా రాములు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా





**పాలేరు జూన్ 30 ప్రజాజ్యోతి :**కూసుమంచి మండలంలోని ధర్మ తండాకు చెందిన జర్పుల పరుశురాం సోమవారం మరణించారు. విషయం తెలుకున్న క్యాంప్ కార్యాలయం సిబ్బంది మంత్రివర్యులు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా తరపున 10,000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అందజేయడం జరిగింది. గతంలో పరుశురాం కూతురు ఆక్సిడెంట్ కు గురికావడం మనకు తెలిసిన విషయమే, ఆ పాపా యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి కూడా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మతండా గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**పాలేరు జూన్ 30 ప్రజా జ్యోతి:** చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరాస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ కారణాలు వలన పదవ తరగతి, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. జూలై 11వ తేది వరకు అడ్మిషన్ పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకు నేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్న తులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్ కో ఆర్డినేటర్ టి. శోభన్ బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ



**బోనకల్,జూన్30,(ప్రజాజ్యోతి) :** కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని, ఆప్షన్ హాలిడేస్ వినియోగించుకునే సౌకర్యం కల్పించాలని, సమ్మె కాలపు జీతాన్ని చెల్లించాలని, మే నెల వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, వ్యాయామ ఉపాధ్యాయులకు సిఆర్టిలతో పాటు వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని,గతంలో రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదాబా బు మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల కార్యదర్శి పి నరసింహారావు సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహం,ఎం .లవకుశ పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- మంజూరు చేసిన ఇండ్లకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలి




**పాలేరు జూన్ 30 ప్రజా జ్యోతి:**అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పాలేరు సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎడవల్లి పద్మా రెడ్డి భవన్ లో మండల కమిటీ సమావేశం బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..బేస్ మట్టం పూర్తి అయిన ఇండ్లకు మొదటి విడతగా లక్ష రూపాయలు వెంటనే ఇవ్వడంతో పాటు ఇసుకను కూడా ఉచితంగా ఇవ్వాలని అన్నారు.దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే కార్మిక కర్షక సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయి, మండల స్థాయి అన్ని వర్గాల కార్మికులు కర్షకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ప్రకటించిన తర్వాత ఇనుము, ఇసుక, సిమెంటు రేట్లు విపరీతంగా పెరిగాయని, ఇళ్ల నిర్మాణం కోసం ప్రకటించిన 5 లక్షల నిధులు సరిపోవని గత రేట్ల ప్రకారం ఇనుము సిమెంటును సప్లై చేయాలని , ఇసుక కూపన్లకు పరిమిత సమయం పెట్టడాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యంకు రైతుకు బోనస్ వెంటనే విడుదల చేయాలని , కౌలు రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంసన్మంతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ ( రాజు) కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, గన్య నాయక్, టి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకన్న, చీర్ల రాధాకృష్ణ, గోపే వెంకన్న, జివ్వాది శ్రీను ఉపేందర్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి జూన్30(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై, ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేపించుకుంటు న్నారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు సలహాలు అందజేశారు. ఏమీ కాదు అని ధైర్యాన్ని అందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,కమల్ పాషా,పింగళి సామేలు, సెక్రెటరీ గాయక పద్మ,తదితరులు ఉన్నారు.